रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. १०-००
Price Rs.10-00
మూల్యము : రూ. 10-00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ
भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं २. | नई दिल्ली | बूधवार | ९ सेप्टंबर, २०२० | भाद्रपद | खंण्ड २८ |
| No.2 | New Delhi | Wednesday | 9 September, 2020 | Bhadrapada | Vol. 28 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 9 సెప్టెంబర్, 2020 | భాద్రపద | సంపుటము 28 |

MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 6th August, 2020

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Suits Valuation Act, 1887 [Act No.7 of 1887], (2) The Provisional Collection of Taxes Act, 1931 [Act No.16 of 1931], (3) The Central Boards of Revenue Act, 1963 [Act No.54 of 1963], (4) The Infant Milk Substitutes, Feeding Bottles and Infant Foods (Regulation of Production, Supply and Distribution) Act, 1992 [Act No.41 of 1992], (5) The Right of Children to Free and Compulsory Education Act, 2009 [Act No.35 of 2009] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) దావాల మదింపు చట్టము, 1887 (1887లోని 7వ చట్టము), (2) పన్నుల తాత్కాలిక వసూలు చట్టము, 1931 (1931లోని 16వ చట్టము), (3) కేంద్ర రెవెన్యూ బోర్డుల చట్టము, 1963 (1963లోని 54వ చట్టము), (4) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు, పాల సీసాలు మరియు పసిపిల్లల ఆహారముల (ఉత్పత్తి, సరఫరా మరియు పంపిణీల క్రమబద్ధీకరణ) చట్టము, 1992 (1992లోని 41వ చట్టము), (5) ఉచిత మరియు నిర్బంధ విద్య కొరకైన బాలల హక్కు చట్టము, 2009 (2009లోని 35వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు, పాల సీసాలు మరియు పసిపిల్లల ఆహారముల (ఉత్పత్తి, సరఫరా మరియు పంపిణీల క్రమబద్ధీకరణ) చట్టము, 1992

**(1992లోని 41వ చట్టము)**

**(29 డిసెంబరు, 1992)**

**చనుబాలు ఇచ్చుటకు రక్షణ మరియు ప్రోత్సాహనంలను కలుగచేసి మరియు పసిపిల్లల ఆహారముల సక్రమ వినియోగమునకు వీలుకల్పించు ఉద్దేశ్యముతో పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు, పాల సీసాలు మరియు పసిపిల్లల ఆహారముల ఉత్పత్తి, సరఫరా మరియు పంపిణీని క్రమబద్ధీకరించుటకు మరియు అందుకు సంబంధించిన లేక దానికి ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.**

భారత గణరాజ్యపు నలభై మూడవ సంవత్సరములో పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు, పాల సీసాలు మరియు పసిపిల్లల ఆహారములు (ఉత్పత్తి, సరఫరా మరియు పంపిణీల క్రమబద్ధీకరణ) చట్టము, 1992 అని పేర్కొన వచ్చును.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన[1] అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. (1) ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,-

[2](ఎ) "ప్రకటన" అను పదపరిధిలో ఏదేని కాంతి, ధ్వని, పొగ లేక గ్యాసు లేదా ఎలక్ట్రానిక్ ప్రసారణ ద్వారా లేదా దృశ్యశ్రవణ ప్రసారణ ద్వారా చేయబడిన ఏదేని నోటీసు, సర్క్యులర్, లేబుల్, రేపర్ మరియు ఇతర పత్రము లేదా దృశ్యపరమైన అభ్యర్థన లేక ప్రకటన చేరియుండును;

(బి) "పాత్ర" అనగా ఎవరేని పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు, పాల సీసాలు లేక పసిపిల్లల ఆహారము అమ్మకము లేక పంపిణీ నిమిత్తము ఉంచిన లేక ప్యాక్ చేసిన పెట్టె, సీసా, డబ్బీ, డబ్బా, క్యాన్, పీపా, కేస్, ట్యూబు, ఆధార పాత్ర, పెద్ద సంచి, రేపరు లేక ఇతర వస్తువు అని అర్థము;

(సి) "పాల సీసా" అనగా పసిపిల్లలకు పాల ప్రత్యామ్నాయములను పట్టు నిమిత్తము ఉపయోగించు ఏదేని సీసా లేక ఆధార పాత్ర అని అర్థము మరియు అట్టి సీసా లేక ఆధార పాత్రకు అతికించిన లేక అతికించగల, పాలపీక మరియు వాల్వు చేరియుండును;

---

1. 1-8-1993 జి.యస్.ఆర్.527 (ఈ) తేది 31-7-1993, భారత రాజపత్రము, అసాధారణ, భాగము-I, 3(i)వ పరిచ్ఛేదము చూడుము.
2. ఖండము (ఎ)కు బదులుగా 2003లోని 38వ చట్టములోని 2వ పరిచ్ఛేదమును ఉంచడమైనది (1-11-2003 నుండి).

(డి) "ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ" అనగా తల్లుల, పసిపిల్లల లేక గర్భవతుల ఆరోగ్య సంరక్షణలో ప్రత్యక్షముగాగాని లేక పరోక్షముగాగాని నిమగ్నమైవున్న సంస్థ లేక వ్యవస్థ మరియు ప్రైవేటు ప్రాక్టీసులో ఉన్న ఆరోగ్య కార్యకర్త [1](ఫార్మసీ, మందుల స్టోరు మరియు ఏదేని ఆరోగ్య కార్యకర్తల సంఘము) ఇందులో చేరి ఉండును;

(ఇ) "ఆరోగ్య కార్యకర్త" అనగా తల్లుల, పసిపిల్లల లేక గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణలో నియుక్తుడైన వ్యక్తి అని అర్థము;

(ఎఫ్) "పసిపిల్లల ఆహారము" అనగా [2](ఆరు నెలలు దాటిన తరువాత మరియు రెండు సంవత్సరముల వయసు వరకు) పసిపిల్లల యొక్క పెరుగుతున్న పోషక అవసరాల నిమిత్తం తల్లిపాలకు అనుబంధముగా మార్కెటింగ్ చేయుచున్న లేక ఇతర విధముగా ప్రాతినిధ్యము వహించుచున్న ఏదేని ఆహారము (ఏ పేరుతో పిలువబడినను) అని అర్థము;

(జి) "పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము" అనగా [3](రెండు సంవత్సరముల వయసు వరకు గల పసిపిల్లల కొరకు) పూర్తిగా గాని, పాక్షికముగా గాని, తల్లిపాలకు బదులుగా మార్కెటింగ్ చేయబడుచున్న లేక ఇతర విధముగా ప్రాతినిధ్యము వహించుచున్న ఏదేని ఆహారము;

(హెచ్) "లేబుల్" అనగా ఏదేని పాత్ర కనబడునట్లు వ్రాసిన, మార్క్ చేసిన, స్టాంపు చేసిన, ముద్రించిన లేక దానికి అంటించిన గ్రాఫిక్ విషయము లేదా దానిపై కనబడు ప్రదర్శన అని అర్థము;

(ఐ) "విహితపరచిన" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

[4]((జె) "ప్రోత్సాహనం" అనగా పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము, పాలసీసా లేదా పసిపిల్లల ఆహారమును కొనుగోలు చేయుటకు లేదా ఉపయోగించుటకై ఎవరేని వ్యక్తిని నియమించుటకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రోత్సహించే ఏదేని పద్ధతి అని అర్థము.)

(2) ఈ చట్టములో ఏదేని ఇతర అధిశాసనమునకు లేక దాని యొక్క ఏదేని నిబంధనకు చేసిన ఏదేని నిర్దేశమును, అట్టి అధిశాసనము లేక అట్టి నిబంధనలు అమలులో లేని ప్రాంతమునకు సంబంధించి, దానికి సమానమైన శాసనము లేక దానికి సమానమైన శాసనము యొక్క సంబంధమైన నిబంధన ఏదేని ఆ ప్రాంతములో అమలునందున్నచో దానికి చేసిన నిర్దేశముగా అన్వయించుకొనవలెను.

---

1. "కానీ ఇందులో ఒక ఫార్మసీ లేక మందుల స్టోరు చేరియుండదు"కు బదులుగా అక్కడనే 2వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది. (1-11-2003 నుండి).
2. "నాలుగు నెలల వయసు దాటిన తరువాత"కు బదులుగా అక్కడనే 2వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది (1-11-2003 నుండి).
3. "అట్లు బదులుగా వాడుటకు తగియున్నది అయిననూ కాకున్ననూ"కు బదులుగా అక్కడనే 2వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది (1-11-2003 నుండి).
4. అక్కడనే 2వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించడమైనది (1-11-2003 నుండి).

**పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములకు, పాల సీసాలకు మరియు పసిపిల్లల ఆహారములకు సంబంధించిన కొన్ని నిషేధములు.**

3. ఏ వ్యక్తి అయినను .....

(ఎ) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయముల, [1](పాల సీసాలు లేదా పసిపిల్లల ఆహారములు) పంపిణీ, అమ్మకము లేక సరఫరా, కొరకు ప్రకటన చేయరాదు లేక ఏదేని ప్రకటనను ప్రచురించుటలో పాలు పంచుకొనరాదు; లేక

(బి) [2](పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు మరియు పసిపిల్లల ఆహారములు) తల్లి పాలకంటె మంచివని లేక తల్లిపాలతో సమానమైన ఆహారమని ఏదేని రీతిలో అభిప్రాయమును కలిగించరాదు లేక నమ్మకము కలిగించరాదు; లేక

(సి) [3](పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక పాల సీసాలు లేక పసిపిల్లల ఆహారముల యొక్క ప్రోత్సాహనంలో పాలుపంచుకొనరాదు.)

**పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక [4](పాల సీసాలు లేక పసిపిల్లల ఆహారముల) అమ్మకము లేక ఉపయోగము కొరకైన ప్రోత్సాహకములపై నిషేధము.**

4. ఏ వ్యక్తి అయినను,-

పసిపిల్లల పాల ప్రత్యామ్నాయముల లేక [4](పాల సీసాల లేదా పసిపిల్లల ఆహారముల) వాడకమును లేక అమ్మకమును ప్రోత్సాహనం చేయుటకై

(ఎ) పసిపిల్లల పాల ప్రత్యామ్నమయముల మచ్చులను లేక [4](పాల సీసాలు లేదా పసిపిల్లల ఆహారములు) లేక పాత్రల లేక ఇతర వస్తువుల బహుమతులను సరఫరా చేయరాదు లేక పంపిణీ చేయరాదు; లేక

(బి) ఎవరేని గర్భవతైన మహిళను లేక పసిపిల్లవాని తల్లిని సంప్రదించరాదు; లేక

(సి) ఏ విధమైన ప్రలోభములు కలిగించరాదు.

**పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక పాల సీసాలు లేక సాధన సామాగ్రి లేక సామానులకు సంబంధించిన విరాళములు.**

5. 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) యొక్క నిబంధనలకు లోబడి, ఏ వ్యక్తి అయినను-

(ఎ) అనాధాశ్రయమునకు తప్ప ఏ ఇతర వ్యక్తికి పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములను లేక [5](పాల సీసాలను లేక పసిపిల్లల ఆహారములు)

(బి) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయముల లేక [5](పాల సీసాలు లేక పసిపిల్లల ఆహారములకు) సంబంధించిన ఏదేని సమాచారపు లేక విద్యావిషయక సాధన సామాగ్రిని లేక సామానును

విరాళముగా ఇవ్వరాదు లేక పంపిణీ చేయరాదు:

అయితే ఈ ఖండములో ఉన్నదేదియూ, విహిత పరచబడునట్టి షరతులు మరియు నిర్బంధనలకు లోబడి, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ద్వారా అట్టి సాధన సామాగ్రి లేక సామానును విరాళముగా ఇచ్చుటకు లేక పంపిణీ చేయుటకు వర్తించదు.

---

1. "లేదా పాల సీసాలు"కు బదులుగా 2003లోని 38వ చట్టములోని 3వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది (1-11-2003 నుండి).
2. "పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు"కు బదులుగా అక్కడనే 3వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది. (1-11-2003 నుండి).
3. ఖండము (సి)కు బదులుగా అక్కడనే 3వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది (1-11-2003 నుండి).
4. "పాలసీసాలు"కు బదులుగా అక్కడనే 4వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది (1-11-2003 నుండి).
5. "పాలసీసాలు"కు బదులుగా అక్కడనే 5వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది (1-11-2003 నుండి).

6. (1) ఆహార కల్తీ నివారణ చట్టము, 1954 యొక్క నిబంధనలకు మరియు దాని క్రింద చేసిన నియమములకు భంగము లేకుండా ఏ వ్యక్తి అయినను ప్రతి పాత్రమీద లేక దానికి అతికించిన లేబుల్ మీద స్పష్టముగా, బాగా కనిపించునట్లు తేలికగా చదువగల మరియు అర్థము చేసుకొనగల రీతిలో "ముఖ్యమైన నోటీసు" అను పదములను పెద్ద అక్షరములతో విహితపరచబడునట్టి భాషలో ఈ క్రింది విషయములను అదే భాషలో సూచించిననే తప్ప, పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములను లేక పసిపిల్లల ఆహారమును ఉత్పత్తి, సరఫరా లేక పంపిణీ చేయరాదు, అవేవనగా :- పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక పసిపిల్లల ఆహారముల పాత్రల మరియు లేబుళ్ల మీద సమాచారము. 1954లో 37వది.

(ఎ) పెద్ద అక్షరములలో "తల్లి పాలు మీ బిడ్డకు మంచిది" అను వివరణ;

(బి) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక పసిపిల్లల ఆహారమును వాటిని ఉపయోగించవలసిన అవసరమును మరియు వాటిని ఉపయోగించు సరియైన పద్ధతిని గురించి ఆరోగ్య కార్యకర్త సలహా మీద మాత్రమే ఉపయోగించవలెను అను వివరణ;

(సి) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక పసిపిల్లల ఆహారము ఒక్కటే పసిపిల్లల పోషణకు మార్గము కాదు అను హెచ్చరిక;

(డి) దానిని సరిగా తయారు చేసుకోవడానికి సూచనలు మరియు దానిని సరిగా తయారు చేసుకోనట్లయితే వచ్చే ఆరోగ్య ప్రమాదముల గురించి హెచ్చరిక;

(ఇ) ఉపయోగించిన పదార్థములు;

(ఎఫ్) మిశ్రమము మరియు విశ్లేషణము;

(జి) నిల్వ చేయుటకు అవసరమైన పరిస్థితులు;

(హెచ్) బ్యాచ్ నెంబర్, దాని యొక్క తయారీ తేదీ మరియు దేశము యొక్క వాతావరణ మరియు నిల్వ చేయుటకు అవసరమైన పరిస్థితులను పరిగణనలోనికి తీసికొని దానిని ఏ తేదీకి ముందుగా వినియోగించవలెనో, ఆ తేదీ;

(ఐ) విహితపరచబడునట్టి ఇతర విషయములు.

(2) [1](పసిపిల్లల పాల ప్రత్యామ్నాయమునకు లేదా పసిపిల్లల ఆహారమునకు) సంబంధించి ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన పాత్ర లేక లేబుల్-

(ఎ) పసిపిల్ల లేక స్త్రీ లేక ఇద్దరి బొమ్మలను; లేక

(బి) [1](పసిపిల్లల పాల ప్రత్యామ్నాయముల లేక పసిపిల్లల ఆహారముల) అమ్మకాలను పెంచుటకు బొమ్మలు లేక ఇతర గ్రాఫిక్ సామాను లేక రూపొందించిన పదబంధములను; లేక

(సి) దానిమీద "మానవ" లేక "మాతృత్వ" లేక ఏదేని ఇతర సమాన పదము; లేక

(డి) దాని మీద విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయములను కలిగి వుండరాదు.

---

1. "పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము"కు బదులుగా 2003లోని 38 చట్టపు 6వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది (1-11-2003 నుండి).

పసిపిల్లలకు పాలు ఇవ్వడానికి సంబంధించిన విద్య మరియు ఇతర సామాగ్రులు కొన్ని వివరములు కలిగి వుండుట.

7. (1) ప్రసవ పూర్వపు లేక ప్రసవానంతర సంరక్షణను లేక పసిపిల్లలకు పాలు ఇచ్చుటకు సంబంధించి మరియు గర్భవతులు లేక పసిపిల్లల తల్లులకు చేరుటకు ఉద్దేశించిన [1](పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు, పాలసీసాలు మరియు పసిపిల్లల ఆహారములను వృద్ధి చేయడానికి సంబంధించి ప్రకటనలు లేక సామాగ్రి, అవి శ్రవణ లేదా దృశ్య పూర్వకమైనవైనా, వాటితో సహా ప్రతీ విద్య లేదా ఇతర సామాగ్రిలో) ఈ క్రింది వాటికి సంబంధించిన స్పష్టమైన సమాచారం చేరి ఉండాలి.

(ఎ) చనుబాలు ఇవ్వడము వలన కలుగు ప్రయోజనములు మరియు దాని ఆధిక్యత;

(బి) చనుబాలు ఇవ్వడానికి సన్నద్ధము కావడము మరియు దానిని కొనసాగించడము;

(సి) సీసాల ద్వారా పాలు ఇచ్చే పద్ధతిని పాక్షికంగా అవలంభించడము వలన చనుబాలు ఇచ్చుటపై కలిగే దుష్ఫలితాలు;

(డి) పసిపిల్లలకు పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములను కొంతకాలము ఇచ్చిన తరువాత, వారికి తిరిగి చనుబాలు ఇవ్వడములో కలిగే ఇబ్బందులు;

(ఇ) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు మరియు పాల సీసాలను వాడకములో కలిగే ఆర్థిక మరియు సాంఘిక ఇబ్బందులు;

(ఎఫ్) పసిపిల్లలకు పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు మరియు పాల సీసాలు సక్రమముగా వాడక పోవడము వలన కలిగే ఆరోగ్య దుష్ఫలితాలు;

[2](ఎఫ్ఎ) (అట్టి పదార్థము యొక్క ముద్రణ మరియు ప్రచురణ తేది మరియు ముద్రాపకుని మరియు ప్రచురణ కర్త పేరు)

(జి) విహితపరచబడునట్టి ఇతర విషయములు;

సంబంధించిన స్పష్టమైన సమాచారము ఉండవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనిన ఏ సామాగ్రి గాని పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక [3](పాలసీసాల లేక పసిపిల్లల ఆహారముల) వినియోగాన్ని లేక అమ్మకాన్ని పెంచడానికి వినియోగించరాదు.

ఆరోగ్య సంరక్షణ పద్ధతి.

8. (1) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయాలు లేక పాల సీసాలు లేక పసిపిల్లల ఆహారముల వినియోగము లేక అమ్మకములను పెంచే నిమిత్తము సామాగ్రులకు లేక పంపిణీకి సంబంధించిన ప్లేకార్డులను లేక పోస్టర్ల ప్రదర్శన కొరకై ఏదేని ఆరోగ్య సంరక్షణ పద్ధతిని ఏ వ్యక్తి ఉపయోగించరాదు:

అయితే ఈ ఉపపరిచ్ఛేదపు నిబంధనలు–

(ఎ) 5వ పరిచ్ఛేదపు ఖండము (బి)కు గల వినాయింపు ననుసరించి చేసిన సమాచార సంబంధమైన లేక విద్యా సంబంధమైన పరికరములు లేక సామాగ్రిని దానము చేయుటకు లేక పంచిపెట్టుటకు మరియు

---

1. "ప్రతి విద్య లేదా ఇతర సామాగ్రి"కు బదులుగా అక్కడనే 7వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది (1-11-2003 నుండి).
2. అక్కడనే 7వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించబడమైనది (1-11-2003 నుండి).
3. "పాలసీసాలు"కు బదులుగా అక్కడనే 7వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది. (1-11-2003 నుండి).

(బి) 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచిన సమాచారముతో పాటు పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక పాల సీసాలు లేక పసిపిల్లల ఆహారముల వినియోగించడానికి సంబంధించిన శాస్త్రీయ మరియు వాస్తవ విషయముల గురించి ఆరోగ్య కార్యకర్తకు సమాచారము వ్యాప్తిచేయుటకు,-

వర్తించవు.

(2) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక పాల సీసాలు లేక వారి ఆహారములు ఉత్పత్తిచేయు, సరఫరాచేయు, పంపిణీ చేయు లేక అమ్మకంచేయు ఏ వ్యక్తి అట్టి ప్రత్యామ్నాయములు లేక సీసాలు లేక ఆహారముల వినియోగము లేక అమ్మకమును పెంపొందించు నిమిత్తము ఆరోగ్య సంరక్షణ పద్ధతిలో పనిచేయు ఏ వ్యక్తికి ఎట్టి చెల్లింపు చేయరాదు.

(3) ఆరోగ్య కార్యకర్త కానట్టి ఏ వ్యక్తి అయిననూ, పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములను లేక పసిపిల్లల ఆహారములను పెట్టుట గురించి పసిబిడ్డ తల్లికి లేక ఆమె కుటుంబములోని ఇతర సభ్యునికి ప్రదర్శించరాదు మరియు అట్టి ఆరోగ్య కార్యకర్త పాల ప్రత్యామ్నాయములను లేక పాల సీసాలను లేక పసిపిల్లల ఆహారములను తగువిధముగా వాడనందున కలుగు దుష్ఫలితములను స్పష్టముగా అట్టి తల్లికి లేక అట్టి ఇతర సభ్యునికి స్పష్టముగా వివరించవలెను.

(4) తల్లుల, పసిపిల్లల లేక గర్భవతుల ఆరోగ్య సంరక్షణ కొరకు నిమగ్నమై ఉన్న సంస్థ లేక వ్యవస్థ తప్ప ఏ వ్యక్తి అయినను చనుబాలు ఇవ్వలేని మరియు పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములను లేక పాల సీసాలను కొనలేని తల్లికి పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములను లేదా పాల సీసాలను పంపిణీ చేయరాదు.

(5) అనాథాశ్రమములో ఉపయోగించు నిమిత్తము పాల ప్రత్యామ్నాయములను లేక పాల సీసాలను వాటి అమ్మకపు ధర కంటె తక్కువ ధరకు అనాథాశ్రమము కొనుగోలు చేయవచ్చును.

**విశదీకరణ:** ఈ ఉపపరిచ్ఛేదము యొక్క ప్రయోజనముల నిమిత్తము, అట్టి కొనుగోళ్లు, పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక పాల సీసాల అమ్మకము లేక వినియోగమును పెంపొందించుటకై ప్రోత్సాహించుట క్రిందకు రాదు.

పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు మొదలగునవి వాటి వినియోగమును పెంపొందించుట కొరకు ఆరోగ్య కార్యకర్తకు ప్రోత్సాహము.

9. (1) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములను లేక పాలు పట్టు సీసాలను లేక పసిపిల్లల ఆహారములను ఉత్పత్తిచేయుచున్న, సరఫరా చేయుచున్న, పంపిణీ చేయుచున్న లేక అమ్ముచున్న ఏ వ్యక్తి అట్టి ప్రత్యామ్నాయ సీసాలను లేక ఆహారముల వినియోగమును పెంపొందించు నిమిత్తము ఆరోగ్య కార్యకర్తకు గాని లేక అతని యొక్క కుటుంబములోని ఎవరేని సభ్యునికి గాని ప్రత్యక్షముగా గాని లేక పరోక్షముగా గాని ఆర్థిక ప్రోత్సాహము లేక బహుమతులు ఈయజూపుట లేక ఇచ్చుట చేయరాదు.

[1]((2) ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొన్నట్టి ఏ ఉత్పత్తిదారు, సరఫరాదారు దారు లేదా పంపిణీదారు, సదస్సు, సమావేశం, మహాసభ, విద్యాకోర్సు, పోటీ, ఫెలోషిప్పు, పరిశోధన కార్యం

---

1. ఉపపరిచ్ఛేదము (2)కు బదులుగా 2003లో 38వ చట్టములోని ఎస్.8 ద్వారా ఉంచడమయినది. (1-11-2003 నుండి).

లేదా స్పాన్సర్ షిప్పుకు నిధిని సమకూర్చడంతో సహా ఆరోగ్య కార్యకర్త లేదా ఏదేని ఆరోగ్య కార్యకర్తల సంఘంనకు ఏదేని విరాళం లేదా ఆర్థిక పరమైన ప్రయోజనాన్ని ఈయజూపుట లేదా ఇచ్చుట చేయరాదు.)

పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములను మొదలగువాటిని ఉత్పత్తి చేయు, సరఫరాచేయు పంపిణీ చేయు లేక అమ్ము వ్యక్తి యొక్క ఉద్యోగులకు సంబంధించిన ప్రత్యేక నిబంధన

10. (1) పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములను లేక పాల సీసాలను లేక పసిపిల్లల ఆహారములను ఉత్పత్తిచేయు, సరఫరాచేయు, పంపిణీ చేయు లేక అమ్ము ఏ వ్యక్తి గాని తన ఉద్యోగులలో ఎవరికైనను అట్టి ఉద్యోగులు చేసినట్టి ప్రత్యామ్నాయముల లేక సీసాల లేక ఆహారముల అమ్మకపు పరిమాణపు ప్రాతిపదికపై ప్రతిఫలమును నిర్ణయించరాదు లేక అట్టి ఉద్యోగులకు ఏ కమీషను గాని ఇవ్వరాదు.

(2) అట్టి వ్యక్తి యొక్క ఉద్యోగులు గర్భిణీ స్త్రీకి లేక బిడ్డ యొక్క తల్లికి ప్రసవ పూర్వపు లేక ప్రసవానంతర సంరక్షణకు తెలియజేయుటకు సంబంధించిన ఏదేని కృత్యమును నిర్వహించరాదు.

పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు, పాల సీసాలు లేక పసిపిల్లల ఆహారముల యొక్క ప్రమాణములు. 1954 లోని 37వ చట్టము. 1986లోని 63వ చట్టము.

11. (1) ఏ వ్యక్తిగాని, ఏదేని పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము లేక పసిపిల్లల ఆహారము, ఆహార కల్తీ నివారణ చట్టము, 1954 మరియు దాని క్రింద చేసిన నియమముల క్రింద అట్టి ప్రత్యామ్నాయము లేక ఆహారమునకు నిర్దిష్టపరచిన ప్రమాణములకు అనుగుణముగా ఉండిననే తప్ప, మరియు పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము లేక పసిపిల్లల ఆహారము అట్టి ప్రమాణములకు అనుగుణముగా ఉన్నదని సూచించుటకు అందుకు సంబంధించిన ఆధార పాత్ర, భారతీయ ప్రమాణముల బ్యూరో చట్టము, 1986 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించిన భారతీయ ప్రమాణముల బ్యూరోచే నిర్దిష్టపరచబడిన సంబంధించిన ప్రామాణిక గుర్తు కలిగియుండిననే తప్ప అమ్మరాదు లేక ఇతర విధముగా పంపిణీ చేయరాదు:

1954లో 37వ చట్టము.

అయితే ఆహార కల్తీనివారణ చట్టము, 1954 క్రింద ఏదేని పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము లేక పసిపిల్లల ఆహారమునకు ఏ ప్రమాణము నిర్దిష్టపరచనపుడు అట్టి ప్రత్యామ్నాయము లేక ఆహారమునకు మరియు ఆ చట్టము క్రింద చేసిన నియమముల క్రింద దాని పాత్రకు అతికించిన లేబుల్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వము యొక్క ఆమోదము ఏ వ్యక్తి అయినను పొందిననే తప్ప అట్టి ప్రత్యామ్నాయము లేక ఆహారము ఆయన అమ్మరాదు లేక ఇతర విధముగా పంపిణీ చేయరాదు.

(2) ఏ వ్యక్తి గాని, పాల సీసాలకు ఉపపరిచ్ఛేదము (1)లో భారతీయ ప్రమాణముల బ్యూరోచే నిర్దిష్టపరచబడిన ప్రమాణ గుర్తుకు అనుగుణముగా ఉండిననే తప్ప మరియు అట్టి గుర్తును దాని పాత్రపై అతికించిననే తప్ప ఏదేని పాల సీసాను అమ్మరాదు లేక ఇతర విధముగా పంపిణీ చేయరాదు.

ప్రవేశము మరియు సోదా అధికారములు. 1954లో 37వ చట్టము.

12. (1) ఆహార కల్తీ నివారణ చట్టము, 1954 యొక్క 9వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన (ఇందులో ఇటు పిమ్మట ఆహార ఇన్‌స్పెక్టరు అని పేర్కొనబడిన) ఎవరేని ఆహార ఇన్‌స్పెక్టరు లేక రాజ్య ప్రభుత్వముచే ఈ విషయములో ప్రాధికార మీయబడిన (ఇందులో ఇటు పిమ్మట ప్రాధికృత అధికారి అని పేర్కొనబడిన) ఒకటవ తరగతి అధికారి హోదాకు తక్కువ కానట్టి ఏ అధికారికి, 6వ పరిచ్ఛేదము లేక 11వ పరిచ్ఛేదము యొక్క ఏదేని నిబంధన ఉల్లంఘించబడినదని లేక ఉల్లంఘించబడుచున్నదని విశ్వసించుటకు ఏదేని కారణము ఉన్నచో

పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక పాలసీసాలు లేక పసిపిల్లల ఆహారములలో ఏదేని వర్తకము లేక వాణిజ్యము జరుగుతున్న లేక అట్టి ప్రత్యామ్నాయములు లేక సీసాలు లేక ఆహారములు ఉత్పత్తి చేయబడుచున్న, సరఫరా చేయబడుచున్న లేక పంపిణీ చేయబడుచున్న ఏదేని ఫ్యాక్టరీ, భవనము, వ్యాపార ఆవరణలు లేక ఏదేని ఇతర స్థలమును ఏదేని సబబైన వేళలో ప్రవేశించవచ్చును మరియు సోదా చేయవచ్చును.

(2) సోదాలు మరియు జప్తులకు సంబంధించిన క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973 యొక్క నిబంధనలు, వీలైనంత వరకు, ఈ చట్టము క్రింద చేసిన ప్రతి సోదాకు లేక జప్తుకు వర్తించును. 1974లో 2వ చట్టము.

13. (1) ఎవరేని ఆహార ఇన్‌స్పెక్టరు లేక ప్రాధికృత అధికారి, ఏదేని పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము లేక పాల సీసాలు లేక పసిపిల్లల ఆహారము లేక దాని పాత్రకు సంబంధించి ఈ చట్టము యొక్క నిబంధనలు ఉల్లంఘించబడినవని లేక ఉల్లంఘించబడుచున్నవని విశ్వసించుటకు కారణము కలిగి ఉన్నట్లయితే అట్టి ప్రత్యామ్నామయు లేక సీసా లేక ఆహారము లేక పాత్రను ఆయన జప్తు చేయవచ్చును.

పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు మున్నగువాటిని లేక వాడు పాత్రలను జప్తు చేయుటకు అధికారము.

(2) అట్టి ఏ ప్రత్యామ్నాయము లేక ఆహారము లేక సీసా లేక పాత్రను గాని, అట్టి జప్తు ఎవరి అధికారితాపరిధి యొక్క స్థానిక హద్దులలో చేయబడినదో ఆ జిల్లా న్యాయమూర్తి యొక్క అమోదమును పొందిననే తప్ప ఎవరేని ఆహార ఇన్‌స్పెక్టరు లేక ప్రాధికృత అధికారి, దానిని జప్తుచేసిన తేదీ నుండి తొంబది దినములకు మించిన కాలావధిపాటు ఉంచుకొనరాదు.

14. ఏ పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము లేక పాల సీసా లేక పసిపిల్లల ఆహారము లేక అందుకు సంబంధించిన ఆధార పాత్రకు సంబంధించి ఈ చట్టము యొక్క ఏదేని నిబంధన ఉల్లంఘించబడినదో లేక ఉల్లంఘించబడుచున్నదో, అది స్వాధీనము చేసుకొనుటకు యోగ్యమై యుండును: స్వాధీనము చేసుకొనుట.

అయితే ఎవరి స్వాధీనములో అధికారములో లేక నియంత్రణలో ఏదేని అట్టి ప్రత్యామ్నాయము లేక సీసా లేక ఆహారము లేక పాత్ర కనుగొనబడినదో ఆ వ్యక్తి ఈ చట్టపు నిబంధనల ఉల్లంఘనకు బాధ్యుడుకాడని, అట్టి దానిని స్వాధీన పరచుకొనుటపై తీర్పు చెప్పు న్యాయస్థానము సంతృప్తి మేరకు నిరూపించబడినపుడు, న్యాయస్థానము అట్టి ప్రత్యామ్నాయము లేక సీసా లేక ఆహారము లేక పాత్రను స్వాధీనము చేసుకొనుటకై ఉత్తరువు చేయుటకు బదులు ఈ చట్టపు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన వ్యక్తిపై ఈ చట్టముచే ప్రాధికారమీయబడనట్టి తాను యుక్తమని తలచునట్లు ఉత్తరువు చేయవచ్చును.

15. (1) ఈ చట్టముచే ఏదేని స్వాధీనమునకు ప్రాధికారమీయబడినపుడు దానిపై తీర్పు చెప్పు న్యాయస్థానము, స్వాధీనము చేసుకొనవలసినదని తీర్పు చెప్పు ఉత్తరువులో నిర్దిష్టపరచబడునట్టి షరతులకు లోబడి, దేనికి సంబంధించి స్వాధీనమునకు ప్రాధికారమీయబడినదో దానిని స్వాధీనము చేసుకొనుటకు బదులు, పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము లేక పాల సీసా లేక పసిపిల్లల ఆహారము లేక అందుకు సంబంధించిన పాత్ర యొక్క విలువకు మించనట్టి ఖరీదును చెల్లించుటకు ఆ న్యాయస్థానము యుక్తమని తలచునట్లు దాని సొంతదారుకు అవకాశమీయవచ్చును.

స్వాధీనమునకు బదులు ఖర్చు చెల్లించు అవకాశము ఇచ్చుటకు అధికారము.

(2) న్యాయస్థానముచే ఉత్తరువు చేయబడిన ఖరీదు చెల్లించిన మీదట, ఎవరి నుండి పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము లేక పాలసీసా లేక పసిపిల్లల ఆహారము లేక పాత్ర జప్తు చేసికొనబడినదో ఆయనకు అట్టి వ్యక్తి అట్టి ప్రత్యామ్నాయము లేక సీసా లేక ఆహారము లేక పాత్రను ఏదేని పంపిణీ, అమ్మకము లేక సరఫరా చేయుటకు ముందు, ఈ చట్టపు నిబంధనలను అమలుచేయవలెనను షరతుకు లోబడి తిరిగి ఇచ్చివేయవలెను.

స్వాధీనము ఇతర శిక్షతో జోక్యము చేసికొనకుండుట.

16. ఈ చట్టము క్రింద చేయబడిన ఏ స్వాధీనముగాని లేక చెల్లించబడుటకు ఉత్తరువు చేయబడిన ఏ ఖర్చు గాని, గురియైన వ్యక్తి ఈ చట్టపు నిబంధనల క్రింద లేక ఏదేని ఇతర శాసనము క్రింద పాత్రమగు ఏదేని శిక్ష విధింపును నివారించదు.

న్యాయనిర్ణయం.

17. (ఎ) ఎవరి అధికారితాపరిధి యొక్క స్థానిక హద్దుల లోపల ప్రారంభ అధికారితాపరిధి గల ప్రధాన సివిలు న్యాయస్థానముచే ఏదేని స్వాధీనము చేయవలసినదని లేక సందర్భానుసారము ఖర్చులు చెల్లించవలసినదని ఉత్తరువు చేయబడినదో ఆ ప్రధాన సివిలు న్యాయస్థానముచే ఎట్టి పరిమితి లేకుండ;

(బి) ఈ విషయములో, కేంద్ర ప్రభుత్వము, అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా ప్రాధికారమిచ్చినట్టి అయిదు వేల రూపాయలకు మించిన ఆర్థిక అధికారితాపరిధిగల సివిలు న్యాయస్థానమునకు తక్కువకానట్టి ఇతర న్యాయ స్థానముచే, ఈ విషయములో కేంద్ర ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి పరిమితులకు లోబడి,

అట్లు స్వాధీనము చేయవలెనని న్యాయనిర్ణయము లేక ఖర్చులు చెల్లించవలసినదని ఉత్తరువు చేయబడవచ్చును.

జప్తు చేసుకొన్న పసిపిల్లల పాల ప్రత్యామ్నాయములు లేక పాల సీసాలు లేక పసిపిల్లల ఆహారము లేక అందుకు సంబంధించిన పాత్రల సొంతదారుకు అవకాశము ఇచ్చుట.

18. (1) స్వాధీనము చేయవలసినదని న్యాయ నిర్ణయము గాని లేక ఖర్చులు చెల్లించుటకు ఆదేశించు ఏ ఉత్తరువు గాని, పసిపిల్లల పాల ప్రత్యామ్నాయముల లేక పాల సీసాల లేక పసిపిల్లల ఆహారము లేక అందుకు సంబంధించిన పాత్ర యొక్క సొంతదారుకు, అట్టి ప్రత్యామ్నాయము లేక సీసా లేక ఆహారము లేక పాత్ర ఏ కారణములపై స్వాధీనము చేసుకొనుటకు ఉద్దేశింపబడినదో ఆయనకు తెలియజేయుచూ వ్రాతపూర్వకమైన నోటీసు ఇచ్చిననే తప్ప మరియు నోటీసులో నిర్దిష్టపరచునట్టి సబబైన కాలములోపల స్వాధీనము గురించి వ్రాతపూర్వకముగా విన్నపము చేసుకొనుటకు మరియు ఆయన ఆ విషయములో విన్నవించుకొనుటకు వాంఛించినట్లయితే, అట్లు చేసుకొనుటకు ఆయనకు సబబైన అవకాశము ఇచ్చిననే తప్ప చేయరాదు:

అయితే పసిపిల్లల పాల ప్రత్యామ్నాయము లేక పాల సీసాలు లేక పసిపిల్లల ఆహారము లేక అందుకు సంబంధించిన పాత్ర జప్తు చేసుకొనబడిన తేదీ నుండి తొంబది దినముల కాలావధిలోపు అట్టి నోటీసు ఈయబడనపుడు, అట్టి ప్రత్యామ్నాయము లేక సీసా లేక ఆహారము లేక పాత్ర ఎవరి వద్ద నుండి జప్తు చేసుకొనబడినదో ఆ వ్యక్తికి ఆ కాలావధి ముగిసిన తరువాత దానిని తిరిగి ఇచ్చివేయవలెను.

1908లో 5వ చట్టము.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఇతర విధముగా నిబంధించబడినట్లు తప్ప, సివిల్ ప్రక్రియా స్మృతి, 1908 యొక్క నిబంధనలు, వీలైనంత వరకు, ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొన్న ప్రతి ప్రొసీడింగ్‌కు వర్తించును.

19. (1) స్వాధీనమునకై న్యాయ నిర్ణయముచేయు లేక ఖర్చుల చెల్లింపునకు ఉత్తరువు చేయు న్యాయస్థానము యొక్క ఏదేని తీర్పు వలన వ్యధితుడైన ఎవరేని వ్యక్తి అట్టి న్యాయస్థానము యొక్క తీర్పు నుండి ఏ న్యాయస్థానమునకు అపీలు చేయవచ్చునో ఆ న్యాయ స్థానమునకు అప్పీలు చేయవచ్చును. అపీలు.

(2) అపీలు న్యాయస్థానము, విన్నవించుకొనుటకు అపీలుదారుకు అవకాశము ఇచ్చిన తరువాత, అపీలు చేయబడిన తీర్పు లేక ఉత్తరువును ఖాయపరచుచూ, మార్పు చేయుచూ లేక సవరించుచూ తాను యుక్తమని తలచునట్టి ఉత్తరువు చేయవచ్చును లేక అవసరమైనట్లయితే అదనపు సాక్ష్యమును తీసికొనిన తరువాత, తిరిగి నిర్ణయము చేయుటకు లేక సందర్భానుసారముగ, తీర్పు చెప్పుటకు తాను యుక్తమని తలచునట్టి ఆదేశములతో కేసును వెనుకకు పంపవచ్చును:

అయితే స్వాధీనమునకు బదులు ఏదేని జరిమానాను హెచ్చించుచూ లేక అధిక విలువగల సరుకులను స్వాధీనము చేసుకొనుటకు ఉత్తరువును, విన్నపము చేసుకొనుటకు మరియు ప్రతివాదము చేయుటకు అపీలుదారు వాంఛించినట్లయితే, అట్లు చేసుకొనుటకు ఆయనకు అవకాశము ఇచ్చిననే తప్ప ఈ పరిచ్ఛేదము క్రింద చేయరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద చేసిన న్యాయస్థానపు ఉత్తరువు పై ఎట్టి తదుపరి అపీలు ఉండదు.

20. (1) 3,4,5,7,8,9,10వ పరిచ్ఛేదపు లేక [1](11వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలను మరియు ఈ చట్టములోని 26వ పరిచ్ఛేదము క్రింద చేసిన నియమములను) ఉల్లంఘించిన ఎవరేని వ్యక్తి, మూడు సంవత్సరముల వరకు విస్తరించదగు కాలమునకు కారాగారవాసముతో లేక అయిదు వేల రూపాయల వరకు విస్తరించదగు జరిమానాతో లేక రెండింటితో శిక్షింపబడవలెను. శిక్ష.

(2) 6వ పరిచ్ఛేదము యొక్క లేక [1](11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను మరియు ఈ చట్టములోని 26వ పరిచ్ఛేదము క్రింద చేసిన నియమములను) ఉల్లంఘించిన ఎవరేని వ్యక్తి ఆరుమాసములకు తక్కువ కాకుండ ఉండు, అయితే మూడు సంవత్సరముల వరకు విస్తరించదగు కాలమునకు కారాగారవాసముతో మరియు రెండు వేల రూపాయలకు తక్కువ కాకుండ ఉండు జరిమానాతో శిక్షింపబడవలెను:

అయితే న్యాయస్థానము తీర్పులో పేర్కొను ఏదేని సరిపడినన్ని మరియు ప్రత్యేకమైన కారణముల నిమిత్తము, మూడు మాసములకు తక్కువ కాకుండ ఉండు, అయితే రెండు సంవత్సరముల వరకు విస్తరించదగు కాలమునకు కారాగారవాసము మరియు వెయ్యి రూపాయలకు తక్కువ కాకుండ ఉండు జరిమానాతో శిక్షించబడవచ్చును.

21. (1) క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1975 యొక్క 173వ పరిచ్ఛేదములో ఇతర విధముగా నిబంధించబడినట్లు తప్ప,- అపరాధముల సంజ్ఞేయము. 1974లో 2వ చట్టము. 1954లో 37వ చట్టము.

1. "11వ పరిచ్ఛేదము"కు బదులుగా 2003లోని 38వ చట్టపు 9వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది. (1-11-2003 నుండి).

(ఎ) ఆహార కల్తీ నివారణ చట్టము, 1954 యొక్క 20వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఈ విషయములో ప్రాధికారమీయబడిన వ్యక్తి; లేక

(బి) ప్రభుత్వముచే సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఈ విషయములో ప్రాధికారమీయబడిన ఒకటవ తరగతి అధికారి హోదాకు తక్కువ కానట్టి అధికారి, లేక

(సి) ప్రభుత్వము, అధికార గెజెటులో అధిసూచన ద్వారా ఈ విషయములో ప్రాధికారమిచ్చిన శిశు సంక్షేమము, అభివృద్ధి మరియు శిశువుల పౌష్టికాహార రంగములో నిమగ్నమైనట్టి స్వచ్ఛంద సంస్థ యొక్క ప్రతినిధి,

చేసిన వ్రాతపూర్వకమైన ఫిర్యాదుపై తప్ప ఈ చట్టము క్రింద శిక్షింపదగిన ఏదేని అపరాధమును ఏ న్యాయస్థానము సంజ్ఞేయము చేయరాదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సి) క్రింద ప్రాధికారమీయబడిన స్వచ్ఛంద సంస్థ యొక్క ప్రతినిధి ఫిర్యాదు చేయగా, న్యాయస్థానము క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 204 పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద సమనులు లేక సందర్భానుసారము వారంట్లు జారీ చేసినపుడు, ఆ న్యాయస్థానపు అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు ఆ కేసు బాధ్యత చేపట్టి, ప్రాసిక్యూషన్ నిర్వహించవలెను.

1974లో 2వ చట్టము.

కంపెనీలచే అపరాధములు.

22. (1) ఈ చట్టము క్రింద అపరాధమును ఏదేని ఒక కంపెనీ చేసినచో ఆ అపరాధము జరిగినపుడు ఆ కంపెనీ యొక్క బాధ్యత లేక ఆ కంపెనీ యొక్క వ్యాపార నిర్వహణ భారమును వహించడానికై కంపెనీకి బాధ్యత వహించుచున్న ప్రతియొక వ్యక్తియు మరియు కంపెనీయు ఆ అపరాధమును చేసినట్లు భావించవలెను మరియు తదనుసారముగా చర్యలకు, శిక్షకు పాత్రుడగును.

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండా అపరాధము జరిగినదని లేక అట్టి అపరాధము జరుగుటకు నివారించుటకు తాను తగిన శ్రద్ధను తీసికొన్నట్లు అతను ఋజువు చేసినచో ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఏ శిక్షకు పాత్రుని చేయదు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమున్నప్పటికీని, ఈ చట్టము క్రింది ఏదేని అపరాధము ఒక కంపెనీ చేసియుండి ఆ అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదని లేక ఏదేని నిర్లక్ష్యము వలన జరిగినదని రుజువైన యెడల ఆ డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ అట్టి అపరాధము చేసినట్లు భావించవలెను. మరియు తదనుసారముగ చర్యలకు, శిక్షకు పాత్రుడగును.

విశదీకరణ : ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము-

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమ నికాయము అని అర్థము. ఈ పద పరిధిలో ఫర్ము లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును, మరియు

(బి) ఫర్ముకి సంబంధించి "డైరెక్టరు" అనగా ఫర్ములోని భాగస్వామి అని అర్థము.

23. క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింద శిక్షించదగు అపరాధము- అపరాధములు సంజ్ఞేయము మరియు బెయిల్‌కు యోగ్యమైనవిగా ఉండుట. 1974లోని 2వది.

(ఎ) బెయిల్‌కు యోగ్యము;

(బి) సంజ్ఞేయ యోగ్యము అయినదిగా ఉండును.

24. ఈ చట్టము క్రింద సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను కేంద్ర ప్రభుత్వము లేక ఏదేని రాజ్య ప్రభుత్వము లేక కేంద్ర ప్రభుత్వము యొక్క ఎవరేని అధికారి [1](లేక 21వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (సి) క్రింద అధిసూచించినట్టి స్వచ్ఛంద సంస్థకు చెందిన ప్రతినిధి)పై ఎట్టి దావా, ప్రాసిక్యూషన్ లేక ఇతర న్యాయపరమైన చర్య ఉండదు. సద్భావముతో తీసికొనిన చర్యకు రక్షణ.

25. ఈ చట్టము యొక్క నిబంధనలు లేక దాని క్రింద చేసిన నియమములు ఆహార కల్తీ నివారణ చట్టము, 1954 లేక దాని క్రింద చేసిన నియమములకు అదనముగా ఉండును, అంతేకాని వాటిని తగ్గించవు. 1954లో 37వ చట్టము యొక్క వర్తింపుకు ఆటంకము కాకుండుట.

26. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను నెరవేర్చుటకు కేంద్ర ప్రభుత్వము అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకించి మరియు పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండా అట్టి నియమములో ఈ క్రింది అన్నీ లేక ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 5వ పరిచ్ఛేదపు ఖండము (బి) యొక్క వినాయింపు క్రింద ఏ షరతులకు మరియు నిర్బంధనలకు లోబడి విద్యా పరికరములు మరియు ఇతర సామాగ్రిని దానము చేయవచ్చును లేక పంపిణీ చేయవచ్చును;

(బి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సూచించబడవలసిన నోటీసు మరియు ఇతర వివరములకు సంబంధించిన భాష;

(సి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (1) క్రింద సూచించబడు వివరములు;

(డి) 6వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (డి) క్రింద పాత్ర లేక లేబుల్ కలిగి వుండకూడని వివరములు;

(ఇ) 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (జి) క్రింద గర్భిణీ స్త్రీలకు లేక పసిపిల్లల తల్లులకు చేరునట్టి సమాచారములో చేరివుండవలసిన విషయములు;

(ఎఫ్) విహితపరచబడు అవసరమున్నట్టి విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

---

1. "లేదా ఏదేని రాజ్య ప్రభుత్వమునకు చెందిన"కు బదులుగా 2003లోని 38వ చట్టపు 10వ పరిచ్ఛేదము ద్వారా ఉంచడమైనది (1-11-2003 నుండి).

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతినియమము అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగా, పార్లమెంటు అధివేశనములో నున్నపుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక్క సదనము సమక్షమున ఉంచవలెను. అట్టి కాలావధి, ఒకే అధివేశనములో గాని వరుసగా వచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలో గాని చేరియుండవచ్చును. పైన చెప్పినట్లు అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఉభయసదనములు ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు అంగీకరించినచో లేక ఉభయ సదనములు ఆ నియమము చేయబడరాదని అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగి యుండును లేక సందర్భానుసారముగా, ప్రభావ రహితమై యుండును. అయినప్పటికినీ, అట్టి ఏదేని మార్పు గాని, రద్దు గాని, అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.